సంక్షేమ పథకాల ప్రదాత వైఎస్సార్

• నెల్లూరు ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి

నెల్లూరు (దర్గామిట్ట): దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి సంక్షేమ పథకాల ప్రదాత అని నెల్లూరు ఎంపీ, రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆదాల ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. దివంగత సీఎం వైఎస్సార్ జయంతిని పురస్కరించుకుని మాగుంటలేఅవుట్‌లోని వైఎస్సార్‌సీపీ కార్యాలయం, కరెంటాఫీస్ సెంటర్‌లోని వైఎస్సార్ విగ్రహాలకు శనివారం ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించి కేకులు కట్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎంపీ ఆదాల మాట్లాడుతూ 2004లో వైఎస్సార్ సీఎంగా బాధ్యతలు చేపట్టాక ఉమ్మడి రాష్ట్ర చరిత్రను తిరగరాసారన్నారు. దేశంలో ఏ సీఎం చేయని విధంగా జలయజ్ఞం, ఫీజురీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ, రైతులకు ఉచిత విద్యుత్, తదితర సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజల మన్ననలను పొందారన్నారు. అందుకే ఇప్పటికీ వైఎస్సార్ పేదల గుండెల్లో కొలువై ఉన్నారన్నారు. వైఎస్సార్ ఉండి ఉంటే ఆంధ్ర రాష్ట్రం విడిపోయేది కాదని అభిప్రాయపడ్డారు. ఆయన తనయుడు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరింత మెరుగ్గా పథకాలను అమలు చేస్తూ ముందుకు సాగుతున్నారన్నారు. వైఎస్సార్‌ను కోల్పోయిన బాధ ఒక వైపు ఉన్నా ఆయన తనయుడు సీఎంగా మంచి పరిపాలన చేస్తున్నారనే సంతోషం మరో వైపు ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, డీసీసీబీ మాజీ చైర్మన్ ఆనం విజయకుమార్‌రెడ్డి, నుడా చైర్మన్ ముక్కాల ద్వారకానాథ్, డిప్యూటీ మేయర్ పీ రూప్‌కుమార్‌యాదవ్, వైఎస్సార్ సేవాదళ్ అధ్యక్షుడు మాలెం సుధీర్‌రెడ్డి, కార్పొరేటర్లు గౌరి, సత్తార్, మూలె విజయభాస్కర్‌రెడ్డి, జెడ్పీటీసీ మల్లు సుధాకర్‌రెడ్డి, నాయకులు స్వర్ణ వెంకయ్య, కోటిరెడ్డి, ఆర్‌ఎస్సార్, రియాజ్, పెంచలరెడ్డి, వంశీ, ఏసు నాయుడు, హరిబాబుయాదవ్, సురేష్‌రెడ్డి, జీవీ ప్రసాద్, మేఘనాథ్ సింగ్, జీవన్ ప్రసాద్, పాలకీర్తి రవి, పాశం శ్రీనివాసులు, అబూబకర్, సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

రైతు బాంధవుడు వైఎస్సార్

నెల్లూరు(వీఆర్సీసెంటర్): దివంగత సీఎం వైఎస్సార్ రైతు బాంధవుడని వైఎస్సార్‌సీపీ నాయకుడు ఆనం జయకుమార్‌రెడ్డి కొనియాడారు. గాంధీబొమ్మ సెంటర్‌లోని వైఎస్సార్ విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాదయాత్రలో రైతుల కష్టాలను తెలుసుకుని సీఎంగా ప్రమాణం చేసిన వెంటనే వ్యవసాయానికి ఉచిత విద్యుత్ ఫైల్‌పై తొలి సంతకం చేసిన మహానుభావుడు వైఎస్సార్ అని కొనియాడారు. వైఎస్సార్‌సీపీ నాయకులు కుమార్‌రెడ్డి, కోటిరెడ్డి, జయ, బాబునాయుడు, ఖాన్, మహ్మద్, మోహన్‌ఆచారి, పురుషోత్తం ఆచారి, పిచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.

• నగరంలోని 53వ డివిజన్ గాంధీగిరిజన కాలనీలో వైఎస్సార్‌సీపీ నాయకుడు బాగి వెంకటరమణ ఆధ్వర్యంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పీబీఆర్ ఆస్పత్రి వైద్యుడు చైతన్యకుమార్‌రెడ్డి సౌజన్యంతో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. పేదలకు ఉచితంగా వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అనంతరం పేదలకు పండ్లు పంపిణీ చేశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు వెంకటరవి, ఆదిశేషమ్మ, ప్రభాకర్, భీముడు, సుబ్రహ్మణ్యం, కిషోర్, రాగాల శీనయ్య, నాగరాజు, శేఖర్, ప్రమీల, బాబు, రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.



జిల్లా వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న ఎంపీ ఆదాల, నాయకులు

•వెంకటేశ్వరపురం సెంటర్‌లోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో వైఎస్సార్ చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం భారీ కేక్ కట్ చేసి పంచిపెట్టారు. పేదలకు భోజన ప్యాకెట్లు పంపిణీ చేశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు శ్రీనివాసులరెడ్డి, నాగసుబ్బారెడ్డి, నాగరాజు, సహదేవరెడ్డి, బ్రహ్మారెడ్డి, విజయ్, లక్ష్మీనారాయణ, బాలాజీ రాజశేఖర్‌రెడ్డి, బాలురెడ్డి, ప్రసాద్‌రెడ్డి, నిర్మల, మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ ఆధ్వర్యంలో..

నెల్లూరు(లీగల్): వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మాగుంటలేఅవుట్‌లోని వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యాలయంలో వైఎస్సార్ చిత్రపటానికి వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడు మురళీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలోని ప్రసూతి వార్డులో గర్భిణులు, బాలింతలకు పండ్లు, రొట్టెలు, బిస్కెట్లు పంపిణీ చేశారు. మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ రంగారావు, ఎక్స్‌పబ్లిక్‌ప్రాసిక్యూటర్ భానురామన్, న్యాయవాదులు జీవీ నరసయ్య, రాధామ నోహర్, షఫీఅహ్మద్, నారాయణ, పెంచలప్రణీత్‌రెడ్డి, సమీర్, చింతకుంట శ్రీనివాసులు, హరికృష్ణ, నయీమ్, వినోద్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

• వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ జోనల్ ఇన్‌చార్జి రామిరెడ్డి రోజారెడ్డి ఆధ్వర్యంలో మద్రాసు బస్టాండ్ సమీపంలోని రెడ్‌క్రాస్ ప్రాంగణంలోని స్పాస్టిక్ సెంటర్‌లో వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పించి కేక్ కట్ చేసి పంచిపెట్టారు. అనంతరం దివ్యాంగ విద్యార్థులకు దుప్పట్లు, పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. నెల్లూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉమామహేశ్వరరెడ్డి, వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ జనరల్ సెక్రటరీ సిద్దన సుబ్బారెడ్డి, మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ దాట్ల రమణారెడ్డి, న్యాయవాదులు నావూరు శ్రీధర్, ధనపాల్ రమేష్, పీవీ దుర్గాప్రసాద్, మునికుమార్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జగనన్న భవన్‌లో..

నెల్లూరు (దర్గామిట్ట): నగరంలోని జేమ్స్ గార్డెన్స్‌లోని జగనన్న భవన్‌లో దివంగత సీఎం వైఎస్సార్ జయంతి వేడుకలను డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నుడా చైర్మన్ ముక్కాల ద్వారకానాథ్, మూలస్థానేశ్వరాలయం చైర్మన్ లోకిరెడ్డి వెంకటేశ్వర్లు, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు దార్ల వెంకటేశ్వర్లు, కార్పొరేటర్లు దాచవరపు రాజశేఖర్, ఎస్కార్ ఇంతియాజ్, గోగుల నాగరాజు, ఏపీ స్టేట్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఎస్‌కే మున్వర్, ఎస్కే హాజీ, తదితరులతో కలిసి వైఎస్సార్ చిత్రపటానికి రూప్‌కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రాష్ట్రానికి సంక్షేమం అంటే ఎలా ఉంటుందో చూపించిన మహానాయకుడు వైఎస్సార్ అని కొనియాడారు. ఆయన బాటలోనే తనయుడు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముందుకు సాగుతున్నారు. వైఎస్సార్ ఆశీస్సులు జగనన్నకు ఎల్లవేళలా ఉండాలన్నారు. రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో జగనన్నకు అందరూ అండగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎండీ నసరుల్లా, గండవరపు ద్వారకానాథ్‌రెడ్డి నిఖిల్ కుమార్‌రెడ్డి, వడ్లమూడి చంద్ర, అల్లంపాటి జనార్దన్‌రెడ్డి, అల్లి శోభన్, కువ్వాపుల వెంకటరావు, జమ్ముల కార్తీక్, జమ్ముల వినోద్, డీ సురేష్, ఎస్‌ఆర్‌ఎస్ సతీష్, మేకల సతీష్, అరాఫత్, తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు రూరల్: దివంగత సీఎం వైఎస్సార్ జయంతిని పురస్కరించుకుని రెండో డివిజన్ గుడిపల్లిపాడులోని వైఎస్సార్ విగ్రహానికి స్థానిక కార్పొరేటర్ వడిగనేటి రామ్మోహన్ పూలమాలలు వేసి నివాళులర్పించి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, సుబ్బయ్య, నారాయణ, బాలచంద్ర, వివేకా, కృష్ణారావు, చంద్రశేఖర్‌రాజు, సుందరయ్య, హనుమ, తదితరులు పాల్గొన్నారు.

• పాతవెల్లంటిలోని వైఎస్సార్ విగ్రహం వద్ద మాజీ ఎంపీటీసీ పాదర్తి సుధాకర్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. నాయకులు హరిరెడ్డి, అంజయ్య, బుజ్జయ్య, వెంకటరమణయ్య, సురేంద్ర, మహేంద్ర, హరికృష్ణ, తిరుపాలు, తదితరులు పాల్గొన్నారు.



జగనన్న భవన్‌లో వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న రూప్‌కుమార్, ద్వారకానాథ్



గాంధీగిరిజన కాలనీలో వైద్యశిబిరం



వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న ఆనం జయకుమార్‌రెడ్డి



వెంకటేశ్వరపురంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో..



రెడ్‌క్రాస్‌లో దివ్యాంగ విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న రోజారెడ్డి



గర్భిణులకు రొట్టెలు పంపిణీ చేస్తున్న లీగల్ సెల్ నాయకులు



గుడిపల్లిపాడులో..



పాతవెల్లంటిలో..

తెలుగు ప్రజల గుండెల్లో వైఎస్సార్ చెరగని ముద్ర

• నగర ఎమ్మెల్యే పీ అనిల్‌కుమార్

నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట): దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి అభివృద్ధి, సంక్షేమ పాలనతో తెలుగు ప్రజల గుండెల్లో చెరగని ముద్రవేశారని నగర ఎమ్మెల్యే పీ అనిల్‌కుమార్ కొనియాడారు. దివంగత సీఎం వైఎస్సార్ జయంతి సందర్భంగా నగరంలోని గాంధీ బొమ్మ సెంటర్‌లోని ఆయన విగ్రహానికి శనివారం ఎమ్మెల్యే పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్సార్ అభివృద్ధి, సంక్షేమ పాలనను స్మరించుకున్నారు. ఆయన ఆశయాలు, ఆలోచనలకు అనుగుణంగా ఆయన తనయుడు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పది అడుగులు ముందుకేసి సంక్షేమ పాలనను అందిస్తున్నారన్నారు. తెలుగు ప్రజలకు వైఎస్సార్ ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నామన్నారు. డిప్యూటీ మేయర్ ఎండీ ఖలీల్ అహ్మద్, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి సన్నపురెడ్డి పెంచలరెడ్డి, కార్పొరేటర్లు వేలూరు మహేష్, ముదిరెడ్డి వేదవతమ్మ, తదితరులు పాల్గొన్నారు.



వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్

రాజన్న గుండె భరోసాను సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్

• నగర ఎమ్మెల్యే అనిల్‌కుమార్

నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట): గుండెకు సంబంధించిన పరీక్షలు అవసరమైన వారు రాజన్న గుండె భరోసా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని నగర ఎమ్మెల్యే పీ అనిల్‌కుమార్ కోరారు. జాకీర్ హుస్సేన్ నగర్‌లోని అర్బన్ హెల్త్ సెంటర్‌లో 3,4 డివిజన్ల ప్రజల కోసం ఎనెల్ హాస్పిటల్ సహకారంతో శనివారం రాజన్న గుండె భరోసా (ఉచిత గుండె వైద్య శిబిరం) కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. రాజన్న గుండె భరోసాలో గుండెకు సంబంధించిన ఈసీజీ, ఎకో వంటి పరీక్షలను ఉచితంగా చేయడంతో పాటు అవసరమైన మందులు ఉచితంగా అందజేస్తామన్నారు. గుండెలో ఏదైనా ఇబ్బందులు ఉంటే యాంజియోగ్రామ్ తీసి శస్త్రచికిత్సలు చేస్తామని తెలిపారు. గతంలో రాజన్న గుండె భరోసా కార్యక్రమంలో దాదాపు 5వేల మంది పరీక్షలు చేయించుకుంటే 200 మందికి ఆపరేషన్లు చేయించామని వివరించారు. గుండెకు సంబంధించిన పరీక్షలు చేయించుకుంటేనే సమస్యలు తెలుస్తాయన్నారు. ముందస్తుగా గుండె సమస్యలను తెలుసుకునేందుకు మళ్లీ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. గతంలో మాదిరిగా ప్రతి వారం ఒక్కో డివిజన్‌లో కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆలోచన చేస్తున్నామన్నారు. రానున్న రోజుల్లో ప్రతి అర్బన్ హెల్త్ సెంటర్‌లో స్పెషలిస్టు డాక్టర్లను నియమించి మెరుగైన వైద్యసేవలు అందిస్తామన్నారు. అనంతరం డాక్టర్ నాగేంద్రప్రసాద్ 202 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఎండీ ఖలీల్ అహ్మద్, కార్పొరేటర్లు పోలంరెడ్డి లక్ష్మీప్రత్యూష, సంక్రాంతి అశ్విని, వైఎస్సార్‌సీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

చేనేత కార్మికులకు రక్షణ కల్పించాలి



నెల్లూరు(మినీబైపాస్): చేనేత కార్మికులకు రక్షణ కల్పించాలని మాజీ ఎమ్మెల్సీ బూదాటి రాధాకృష్ణయ్య కోరారు. అనంతపురం జిల్లా ధర్మవరానికి చెందిన చేనేతలపై విజయవాడ వ్యాపారి దౌర్జన్యాన్ని ఖండిస్తూ చేనేత ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో గాంధీ బొమ్మ సమీపంలో శనివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ మాట్లాడుతూ బీసీలకు ఎస్సీ, ఎస్టీలకు కల్పించిన విధంగానే రక్షణ కల్పించాలని కోరారు. ఇతర రాష్ట్రాల్లో బీసీలపై దాడులపై స్పందించి ఎలాంటి కఠిన నిర్ణయాలు తీసుకున్నారో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా అలాంటి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా చేనేత ఐక్యవేదిక నాయకులు నందం అశ్వత్థామ, బుధవరపు బాలాజీ, గుత్తికొండ శ్రీనివాసులు, చింతలపూడి పెంచలయ్య, కోవర్తి హరినాథ్, అశం సురేష్, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

యూనిఫామ్ సివిల్ కోడ్‌పై అవగాహన

నెల్లూరు(వీఆర్సీసెంటర్): నగరంలోని అతిథి గ్రాండ్ హోటల్‌లో ప్రజ్ఞా ప్రవాహం నెల్లూరు వారి ఆధ్వర్యంలో యూనిఫామ్ సివిల్‌కోడ్ అంశంపై శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మామిడి గిరిధర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేడ్కర్ దేశంలో యూనిఫామ్ సివిల్ కోడ్(యూసీసీ) అవసరమని తెలియజేశారన్నారు. యూసీసీ బిల్లును ఇంకా చట్టంగా రూపొందించలేదని, దీనిపై అభిప్రాయ సేకరణ మాత్రమే చేస్తున్నారన్నారు. ప్రజాభిప్రాయం మేరకే చట్టాలు రూపొందించడం జరుగుతుందన్నారు. వీఆర్ లా కళాశాల ప్రిన్సిపల్ చంద్రబాబు, నజీర్‌బాషా, ఇస్కాన్ ప్రతినిధి స్వామీజీ సుఖదేవ్ ఆర్‌ఎస్‌ఎస్ విభాగ్ సంఘ్ నాయకుడు రామదండు, టీఎస్ శర్మ, పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.



'నారాయణ'లో అరుదైన శస్త్రచికిత్స



నెల్లూరు(బారకాసు): చింతారెడ్డిపాలెంలోని నారాయణ సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రిలో 13 ఏళ్ల బాలుడికి అరుదైన శస్త్రచికిత్సను వైద్యులు విజయవంతంగా చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఆ ఆస్పత్రి జనరల్ సర్జరీ విభాగాధిపతి డాక్టర్ వీ మహేందర్‌రెడ్డి శనివారం విలేకరులకు వెల్లడించారు. కలువాయిలోని బాలాజీకాలనీకి చెందిన 13ఏళ్ల బాలుడు నరసింహ కొంతకాలంగా కడుపునొప్పి, వాంతులు సమస్యతో బాధపడుతుండగా నారాయణ ఆస్పత్రికి తీసుకొచ్చారని తెలిపారు. బాలుడికి గుడ్డముక్కలు, వెంట్రుకలు తినే అలవాటు ఉన్నట్లుగా తెలుసుకుని పొట్టను స్కాన్ చేశామని చెప్పారు. కడుపులోని పేగుల్లో గుడ్డముక్కలు, వెంట్రుకలు గడ్డలా ఏర్పడినట్లుగా గుర్తించి ఉచితంగా ఆపరేషన్ చేసి తొలగించామన్నారు. పేగుల చుట్టూ వెంట్రుకలు చేరి ఏడు చోట్ల దెబ్బతినగా వాటిని తొలగించి సరిచేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ బీ హరిప్రసాద్‌రెడ్డి, ప్రొఫెసర్ జీవీ ప్రకాష్, అసోసియేట్ ప్రొఫెసర్ వెంకటహరీష్, తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ లెక్చరర్స్‌ను రెగ్యులర్ చేయాలి



బొప్పరాజును కలిసి వినతి పత్రం అందజేస్తున్న కాంట్రాక్ట్ లెక్చరర్స్

నెల్లూరు(వీఆర్సీసెంటర్): ప్రభుత్వం తీసుకున్న ఐదేళ్ల సర్వీసు నిబంధనలను సడలించి ప్రభుత్వ జూనియర్, పాలిటెక్నిక్ కళాశాలల్లో పనిచేసే కాంట్రాక్ట్ లెక్చరర్ల అందర్నీ రెగ్యులర్ చేయాలని వారు కోరారు. ఈ మేరకు నగరంలోని డీఆర్ ఉత్తమ హోటల్‌లో ఏపీజేఏసీ అమరావతి చైర్మన్ బొప్పరాజును కాంట్రాక్ట్ లెక్చరర్స్ కలిసి శనివారం వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వం దృష్టికి తమ సమస్యను తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూడాలని కోరారు. కాంట్రాక్ట్ లెక్చరర్స్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ సురేష్, కల్లూరి శ్రీనివాస్, రామాంజనేయులు, విజయకుమార్, సురేష్, వంశీకృష్ణ, నాగమణి, మస్తాన్‌వలి, సుదర్శన్, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి



31వ డివిజన్‌లో అభివృద్ధి పనులను శంకుస్థాపన చేస్తున్న ఎంపీ ఆదాల



23వ డివిజన్‌లో కరపత్రాలు అందజేస్తున్నఎంపీ ఆదాల

•నెల్లూరు ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి

నెల్లూరు రూరల్: నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు నెల్లూరు ఎంపీ, వైఎస్సార్‌సీపీ రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త ఆదాల ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. రూరల్ పరిధిలోని 23వ డివిజన్‌లోని చలపతినగర్‌లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శనివారం ఆయన నిర్వహించారు. గడప గడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల కరపత్రాలను అందజేశారు. ప్రభుత్వ పనితీరు, సంక్షేమ పథకాల అమలుపై ఆరాతీశారు. పలువురు స్థానిక సమస్యలను విన్నవించగా పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఎంపీ ఆదేశించారు. ఈ సందర్భంగా ఎంపీ ఆదాల మాట్లాడుతూ రూరల్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల అభివృద్ధికి సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అధికంగా నిధులు కేటాయిస్తున్నారని తెలిపారు. అర్హులైన ప్రతిఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేస్తున్నారని వివరించారు. రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని ప్రజలు ఆదరించాలని కోరారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

రూరల్ నియోజకవర్గ పరిధిలోని 31వ డివిజన్, విజయలక్ష్మీనగర్‌లో సీసీరోడ్డు, డ్రైనేజీ నిర్మాణానికి నెల్లూరు ఎంపీ, రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త ఆదాల ప్రభాకర్‌రెడ్డి శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమన్నారు. డివిజన్‌లోని అన్ని ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను కల్పిస్తామన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజా సమస్యలపై అంకితభావంతో వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమాల్లో డీసీసీబీ మాజీ చైర్మన్ ఆనం విజయకుమార్‌రెడ్డి, విజయ డెయిరీ చైర్మన్ రంగారెడ్డి, స్థానిక కార్పొరేటర్ శ్రీనివాసులురెడ్డి, రైల్వే బోర్డు సభ్యుడు వెంకయ్య, నాయకులు పెంచలరెడ్డి, ఏసునాయుడు, హరిబాబుయాదవ్, మద్రిపాడు జెడ్పీటీసీ సుధాకర్‌రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, కార్పొరేషన్ అధికారులు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ కార్యాలయం ప్రారంభం


నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట): నగరంలోని 3వ డివిజన్‌లో వైఎస్సార్‌సీపీ కార్యాలయం 'జగనన్న భవన్'ను నగర ఎమ్మెల్యే పీ అనిల్‌కుమార్‌యాదవ్ శనివారం ప్రారంభించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నగర నియోజకవర్గంలోని ప్రతి డివిజన్‌లో ప్రజలకు చేరువగా ఉండేందుకు పార్టీ కార్యాలయాలను ప్రారంభిస్తున్నామని తెలిపారు. 3వ డివిజన్‌లో కార్పొరేటర్ సంక్రాంతి అశ్విని ప్రజలకు అందుబాటులో ఉండేందుకు జగనన్న భవన్‌ను నిర్మించడం సంతోషంగా ఉందన్నారు. ప్రజలు పార్టీ కార్యాలయానికి వచ్చి కార్పొరేటర్లకు తమ సమస్యలను విన్నవిస్తే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కార్పొరేటర్ సంక్రాంతి అశ్విని, వైఎస్సార్‌సీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే అనిల్

పెరుగు 'వర్ణలిపి'కి గోల్డెన్ బుక్ అవార్డు

నెల్లూరు(బృందావనం): తాను రాసిన వర్ణలిపికి అంతర్జాతీయస్థాయి గోల్డెన్ బుక్ అవార్డు-2023 లభించిందని నెల్లూరుకు చెందిన కవి పెరుగు రామకృష్ణ శనివారం తెలిపారు. ఇండో గ్రీస్ సంస్థ రైటర్స్ క్యాపిటల్ ఫౌండేషన్ పనోరమా గోల్డెన్‌బుక్ అవార్డును ప్రకటించినట్లు చెప్పారు. పనోరమా ఇంటర్నేషనల్ లిటరేచర్ ఫెస్టివల్ చైర్మన్ ప్రీత్ పద్మనాభన్ నంబియార్ మైసూరు నుంచి శుక్రవారం ప్రకటించగా, ఈ-మెయిల్ ద్వారా అందుకున్నట్లు తెలిపారు. తన తాజా కవితాసంపుటి వర్ణలిపికి అంతర్జాతీయస్థాయిలో అవార్డురావడం ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు.



క్లుప్తంగా

సన్మానం



నెల్లూరు(వీఆర్సీసెంటర్): నగరంలోని సావిత్రీనగర్‌లోని నివాసంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు ఆనం జయకుమార్‌రెడ్డిని బుజబుజనెల్లూరుకు చెందిన పలువురు నాయకులు ఆదివారం కలిశారు. వైఎస్సార్‌సీపీలోకి రావడంపై హర్షాన్ని వ్యక్తం చేస్తూ ఆనంను సన్మానించారు. ఈ సందర్భంగా మతపెద్దలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. బుజబుజనెల్లూరు మాజీ ఎంపీటీసీ ఖాదర్‌బాషా, నాయకులు నవాబ్‌జాన్, రాము, అమీర్‌జాన్, మురళి, కృష్ణరాజు, శ్రీను, మల్లి, శ్రీహరి పాల్గొన్నారు.

నేడు మెగా ఉచిత కంటి వైద్యశిబిరం

నెల్లూరు(బృందావనం): గురుపూర్ణిమ మహోత్సవాల్లో భాగంగా బాలాజీనగర్‌లోని సాయి దర్బార్ అద్దాల మందిరం ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 9 గంటల నుంచి మెగా ఉచిత కంటి శిబిరం నిర్వహించనున్నట్లు ఆ మందిరం మేనేజింగ్ ట్రస్టీ మధుసాయి శనివారం తెలిపారు. అద్దాల మందిరం ఎదురుగా ఉన్న సాయిమాత నిత్యాన్నప్రసాదాలయంలో జరిగే కంటి వైద్యశిబిరంలో మాదరస్ ఐ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ సెంటర్ వైద్యులు వైద్యసేవలు అందిస్తారని తెలిపారు. అవసరమైన వారికి ఉచితంగా కంటి శస్త్రచికిత్సలు నిర్వహించడంతో పాటు కంటి అద్దాలు అందజేస్తారని వివరించారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాలకు 88856 44118, 95028 49784 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులకు సన్మానం



నెల్లూరు సిటీ: ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో విశ్రాంత డీఎం భాస్కర్‌రెడ్డి, విశ్రాంత స్టోర్స్ ఆఫీసర్ జార్జ్‌తో పాటు నెల్లూరు-1డిపో అసిస్టెంట్ మేనేజర్ రమణను శనివారం సత్కరించారు. విశ్రాంత ఉద్యోగులతో పాటు అసోసియేషన్ అభివృద్ధికి సహకరిస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు చంద్రమౌళి, కార్యదర్శి ఎంఆర్‌రెడ్డి, గౌరవాధ్యక్షులు శంకరయ్య, నరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రంగనాథుడి సేవలో హైకోర్టు జడ్జి కుటుంబం



నెల్లూరు(బృందావనం): రంగనాయకులపేటలోని శ్రీదేవి, భూదేవి సమేత తల్పగిరి రంగనాథస్వామి ఆలయాన్ని రాష్ట్ర హైకోర్టు జడ్జి డీ రమేష్ కుటుంబ సభ్యులు శనివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ఈఓ డీ వెంకటేశ్వర్లు, చైర్మన్ ఐ శివకుమార్‌ఆచారి, ధర్మకర్తల మండలి సభ్యులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ప్రత్యేక పూజల అనంతరం స్వామివారి చిత్రపటం, తీర్థప్రసాదాలను అందజేశారు. వారి వెంట నెల్లూరు లోక్‌అదాలత్ జడ్జి వాణి, డీఆర్వో వెంకటరమణమ్మ ఉన్నారు.

లెప్రసీ కాలనీలో ఉచిత వైద్య శిబిరం



నెల్లూరు రూరల్: ఆమంచర్లలోని సేవాజ్యోతి లెప్రసీ కాలనీలో వసంతలక్ష్మి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ట్రస్ట్ నిర్వాహకురాలు వసంతలక్ష్మి లెప్రసీపై అవగాహన కల్పించారు. అనంతరం కాలనీలోని వారికి అవసరమైన కిట్లను అందజేశారు.

దిగజారుడు రాజకీయాలు తగవు

నెల్లూరు రూరల్: టీడీపీ నేత సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నారని, ఇది ఆయనకు ఏ మాత్రం తగదని రూరల్ నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి జీవీ ప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నెల్లూరు ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి వైఎస్సార్‌సీపీలోనే కొనసాగుతానని ప్రకటనలు చేస్తుండగా, ఆయన ఎన్నికలకు ముందు టీడీపీలో చేరుతారని సోమిరెడ్డి అసత్య ప్రచారాలు చేయడం ఆయన రాజకీయ పతనానికి నాంది అన్నారు. ఎన్నిసార్లు ఓటమిపాలైన సోమిరెడ్డి బుద్ధి రాలేదని ఎద్దేవా చేశారు. రూరల్ ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా ఎంపీ ఆదాల కృషి చేస్తున్నారన్నారు. రూరల్‌లో వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఘన విజయం సాధించటం తథ్యమన్నారు.